ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన


పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఘట్‌కేసర్: మున్సిపాలిటీలోని కొండాపూర్ పల్లె దవాఖానా ఆవరణలో వెంకటాపూర్ నీలిమా ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి పరిసర ప్రాంతాల ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ముఖ్య అతిథిగా హైజరైన మున్సిపల్ చైర్ పర్సన్ పావనీజంగయ్య శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరానికి వచ్చిన వారికి వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ నీలిమా... మాట్లాడుతూ నీలిమా ఆస్పత్రిలో నార్మల్ డెలివరీ అయిన వారికి ఫీజు లేకుండా ఉచితంగా సేవలు అందిస్తామన్నారు. కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు షౌకత్, మాజీ ఎంపీటీసీ గోపాల్‌రెడ్డి, విజయ్ ముదిరాజ్, ఖలీల్, వైద్యులు శివ, చిన్న ఓబులప్ప పాల్గొన్నారు.

నేటి నుంచి రాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు

మల్కాజిగిరి: మల్కాజిగిరిలోని రాఘవేంద్ర స్వామి మఠంలో సోమవారం నుంచి ఈ నెల 23 వరకు స్వామివారి ఆరాధనోత్సవాలు జరుగుతాయని నిర్వాహకుల ప్రకటించారు. 19వ తేదీన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం, ధ్వజారోహణం, 20న పూర్వారాధనలో కనకమహాపూజ, విశేష పంచామృతాభిషేకం, రాత్రి రథోత్సవం, 21వ తేదీన మధ్యారాధనలో భాగంగా అష్టాక్షర హోమం, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, 22న ఉత్తరారాధనలో భాగంగా కనక పూజ, మహా రథోత్సవం ఉంటుందన్నారు.

సర్కారు బడులకు మహర్దశ!

- ప్రభుత్వం నిర్ణయంతో బడుల్లో పరిశుభ్రత- పచ్చదనం
- 507 ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణకు నెలకు రూ. 39 లక్షలు
- శానిటేషన్, స్కావెంజర్లకు అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చెల్లింపు
- విద్యార్థుల సంఖ్యను బట్టి నెలకు రూ. 3 వేల నుంచి రూ. 20 వేలు వెచ్చింపు
- ప్రభుత్వ బడులకు ఉచిత విద్యుత్ సరఫరాకూ నిర్ణయం
- ప్రభుత్వ చర్యలతో సర్కారు విద్య బలోపేతం



సాక్షి, సిటీబ్యూరో: ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ పట్టనుంది. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు సర్కారు పటిష్ట చర్యలు చేపడుతోంది. ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డించి, ఏక రూప దుస్తులను అందజేస్తున్న సర్కారు ఆంగ్ల విద్యను ప్రవేశపెట్టింది. ప్రభుత్వ బడులను బాగు చేయాలనే లక్ష్యంలో భాగంగా మన ఊరు–మనబస్తీ కింద అదనపు గదుల నిర్మాణం, మరమ్మతులు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, ప్రహరీల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలకు సర్కారు శ్రీకారం చుట్టింది. అలాగే విద్యా సంవత్సరం ప్రారంభంలో అమ్మ ఆదర్శ కమిటీలతో ప్రభుత్వ పాఠశాలల్లో తాత్కాలిక మరమ్మతులను చర్యలను చేపడుతోంది. ఇదే కొనసాగింపులో భాగంగా ప్రభుత్వం పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ, ఉచిత కరంట్ సరఫరాపై కూడా ప్రభుత్వం సానుకూల నిర్ణయంతో అమలు చేస్తోంది.

☛ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని 507 ప్రభుత్వ బడుల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రతి నెల రూ. 39 లక్షలు వెచ్చించేందుకు సర్కారు ఆదేశాలతో జిల్లా విద్యాశాఖ చర్యలు తీసుకుంటోంది. దీంతో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు ఇక పరిశుభ్రత, పచ్చదనంతో కళకళలాడనున్నాయి.

☛ పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ బాధ్యతలను అమ్మ ఆదర్శ కమిటీలకు ప్రభుత్వం అప్పగించింది. బడుల్లో విద్యార్థుల సంఖ్యను బట్టి ప్రతి నెల శానిటేషన్ నిర్వహణ కోసం స్కావెంజర్లకు అయ్యే ఖర్చును అమ్మ ఆదర్శ కమిటీలు నగదు రూపేణా చెల్లిస్తాయి.

ప్రభుత్వ నిర్ణయంతో...

పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ బాధ్యతలను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించటంతోపాటు నిధులు కేటాయించటంపై విద్యార్థుల తల్లిదండ్రులతోసహా ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో పంచాయతీ, పురపాలక సిబ్బందితో పాటు అప్పుడప్పుడు ఉపాధ్యాయులు తమ జేబుల నుంచి కొద్దోగొప్పో చెల్లించే విధానం నుంచి ఉపశమనం కలుగనుంది. ఇక ప్రభుత్వ బడుల్లో పరిశుభ్రత, పచ్చదనంలో భాగంగా పారిశుద్ధ్యం నిర్వహణ, మొక్కల పెంపు బాధ్యత పనులన్నింటిని అమ్మ ఆదర్శ కమిటీలు చూసుకుంటాయి.

అమ్మ ఆదర్శ కమిటీల ఖాతాల్లోకి...

ప్రభుత్వ పాఠశాలల పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించిన ప్రత్యేక నిధులు నేరుగా అమ్మ ఆదర్శ కమిటీ ఖాతాలో జమ చేస్తారు. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో మొత్తంగా 507 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, ఇందులో 96,284 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇక నుంచి నిత్యం పాఠశాల పరిసరాలను అందంగా ఉంచటంతోపాటు మూత్రశాలలు, మరుగుదొడ్లను శుభ్రపరచటం.. మొక్కలకు నీళ్లు పెట్టడం తదితర పనులను అమ్మ ఆదర్శ కమిటీలు చూడనున్నాయి. పాఠశాలల్లో శుభ్రత కోసం అవసరమైన వస్తువులను సమగ్ర శిక్ష నిధులను వెచ్చించాల్సి ఉంటోంది.

తొలగనున్న ఇబ్బందులు...

ప్రభుత్వ నిర్ణయంతో పారిశుద్ధ్య పరంగా ఎదురవుతున్న ఇబ్బందులు ప్రభుత్వ పాఠశాలలకు తప్పనున్నాయి. గత ప్రభుత్వం స్కావెంజర్లను తొలగించటంతో పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ సమస్య తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల పారిశుద్ధ్య నిర్వహణ బాధ్యతల్ని పంచాయతీ, పురపాలక సిబ్బంది చూసుకోవాల్సి వచ్చేది. పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులను నిర్వహించే వారికి విద్యార్థుల సంఖ్యను బట్టి ప్రతి నెల రూ. 3 వేల నుంచి రూ. 20 వేలు నిర్ణయించడంతో పారిశుద్ధ్య పనులకు కూలీలు పోటీ పడే అవకాశం ఉంటుందని విద్యాశాఖ వర్గాలు పేర్కొంటున్నాయి.

ప్రభుత్వ పాఠశాలలకు ఆదరణ



కరోనా కష్ట కాలం నుంచి ప్రభుత్వ పాఠశాలలకు ఆదరణ పెరిగింది. సర్కారు విద్య బలోపేతానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలతో తమ పిల్లలను పాఠశాలల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులు ఆసక్తిని చూపుతున్నారు. ఆంగ్ల విద్య ప్రవేశంతోపాటు మధ్యాహ్న భోజనం, ఏక రూపు దుస్తుల పంపిణీ, మన బడి–మనబస్తీ–మన ఊరు, అమ్మ ఆదర్శ కమిటీలతో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, ప్రహరీల నిర్మాణం, ఏటా మరమ్మతులు వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టటంతో సర్కారు పాఠశాలలకు ఆదరణ బాగా పెరిగింది. సీఎస్ఆర్ నిధులతో బడుల్లో అభివృద్ధి పనులు చేపట్టాం. ప్రస్తుతం పారిశుద్ధ్య నిర్వహణ, ఉచిత విద్యుత్ సరఫరా వంటి చర్యలతో ప్రభుత్వ విద్య మరింత బలోపేతం కానుంది. ఈ నేపథ్యంలోనే బడిబాట కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో రోజురోజుకూ విద్యార్థుల ప్రవేశాల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది.
– ఐ.విజయకుమారి, డీఈఓ, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా

సుభాష్‌చంద్రబోస్‌కు నివాళి


అత్వెల్లిలో నివాళులు అర్పిస్తున్న నేతలు

మేడ్చల్: స్వాతంత్ర సమర యోధుడు సుభాష్‌చంద్రబోస్‌కు మండలంలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీలోని వివిధ ప్రాంతాలలో బీజేపీ, కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఆయన సేవలకు నెమరువేసుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అత్వెల్లి, మండలంలోని రాయిలాపూర్, గౌడవెల్లి గ్రామాలలో ఉన్న విగ్రహాలకు నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

ప్లాటు కబ్జా చేశారని మహిళ ఆందోళన



ప్లాటు పత్రాలు చూపిస్తున్న షహీనా బేగం

పోచారం: మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడలో తన ప్లాటును కబ్జా చేశారని ప్లాట్ ఓనర్ షహీనా బేగమ్ ఆరోపించారు. ఆదివారం అన్నోజిగూడలోని సర్వే నెంబర్ 18, 19లో ఉన్న ప్లాట్ నెంబర్ 77/4 వద్ద ఆమె ప్లాటు పత్రాలు పట్టుకొని ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్లాట్ నెంబర్ 77/4లో తనకు చెందిన 50 చదరపు గజాల ఖాళీ స్థలంలో 20 చదరపు గజాలను రాజేశ్వర్‌రెడ్డి అనే వ్యక్తి ఆక్రమించి ప్రహరీ నిర్మించారని ఆరోపించారు. ఆక్రమణ విషయాన్ని కాలనీ సంక్షేమ సంఘ సభ్యుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇకనైనా తన స్థలాన్ని వదిలివేసి ప్రహరీని పునర్నిర్మించుకోవాలని రాజేశ్వర్‌రెడ్డికి చెప్పామన్నారు. అయినా ఆయన స్పందించకపోవడంతో ఆందోళన చేపట్టామన్నారు.

మహిళ అదృశ్యం


కట్టా లక్ష్మి

పోచారం: జోడిమెట్ల నుండి స్టేషన్‌ఘన్‌పూర్ వెళ్లాల్సిన మహిళ గమ్య స్థానం చేరకుండానే అదృశ్యమైన సంఘటన పోచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ రాజు తెలిపిన ప్రకారం .. స్టేషన్‌ఘన్‌పూర్‌కు చెందిన కట్టా లక్ష్మి (53) చౌదరిగూడలో ఉంటున్న కొడుకు ఇంటికి ఇటీవల వచ్చింది. వారం తర్వాత ఆరోగ్యం బాగుండకపోవడంతో శనివారం చికిత్స కోసం ఆసుపత్రికి వెళ్లింది. చికిత్స అనంతరం స్టేషన్‌ఘన్‌పూర్ వెళ్లేందుకు జోడిమెట్లకు వచ్చింది. ఆమె గమ్యస్థానం చేరుకోలేదని తెలియడతో జోడిమెట్లతో పాటు పలు చోట్ల వెతికినా ఆచూకీ తెలియలేదు. ఆమె కొడుకు కట్టా సందీప్ పోచారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

స్ఫూర్తిప్రదాత సర్వాయి పాపన్న గౌడ్

- నివాళులర్పించిన గౌడ సంఘం నేతలు
- పాపన్న గౌడ్ అడుగుజాడల్లో నడవాలని పిలుపు


శామీర్‌పేటలో సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

శామీర్‌పేట్: సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని మేడ్చల్ నియోజకవర్గం పరిధిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శామీర్‌పేటలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద శామీర్‌పేట కల్లుగీత కార్మికసంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ఈతరం యువతకు సర్వాయి పాపన్న గౌడ్ మార్గదర్శకంగా నిలుస్తారన్నారు.

నాగారం, దమ్మాయిగూడ పరిధిలో...

కీసర: సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీలతో పాటు, మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన పోరాట వీరుడు గోల్కొండ కోటను ఏలిన చక్రవర్తి సర్వాయి పాపన్న చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నేతలు వనందాస్ లక్ష్మీనారాయణ, యాదగిరిగౌడ్, కొత్త శ్రీనివాస్‌గౌడ్, శ్రీహరిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కొత్తభాస్కర్‌గౌడ్, బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, దయానంద్‌గౌడ్, బండమీదరమేష్‌గౌడ్, మిట్టపల్లి రాజుగౌడ్, రాఘవేంద్రగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కోల కృష్ణాయాదవ్, జిల్లాల తిరుమల్‌రెడ్డి, ధర్మేందర్, కొమ్ము సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో...


ఘట్‌కేసర్‌లో నివాళులర్పిస్తున్న నేతలు

ఘట్‌కేసర్: పట్టణంలోని బైపాస్ చౌరస్తాలో కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం, కౌండిన్య యువజన సంఘం సంయుక్తంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, ఎఫ్ఎస్‌సీఎస్ మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్ హాజరై ఆయన విగ్రహానికి పూలమాల సమర్పించారు. కౌన్సిలర్ ఆంజనేయులుగౌడ్, స్థానిక గౌడ సంఘం అధ్యక్షుడు సురేశ్‌గౌడ్, ఆంజనేయులుగౌడ్, విజయ్‌గౌడ్, రమేశ్‌గౌడ్, బాలకష్ణగౌడ్, కిశోర్‌గౌడ్, పాండుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


కీసరలో పాపన్నకు నివాళులర్పిస్తున్న నేతలు


చీర్యాల గ్రామంలో...

రాజ్యాధికారం దిశగా బడుగులు సాగాలి


మాట్లాడుతున్న మార్టిన్, అరుణ్‌కుమార్

ఘట్‌కేసర్: బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఏకమై బహుజన రాజ్యాధికార దిశగా అడుగులు వేయాలని ఎంసీపీఐయూ మేడిపల్లి కార్యదర్శి మార్టిన్ అన్నారు. అంబేడ్కర్ ఆలోచన విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ బాధ్యుడు మీసాల అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... అంబేడ్కర్ ఆశయాల సాధనకు యువత ముందుకు రావాలని, ఆయన చూపిన మార్గంలో పయనించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో నేతలు దాసు, జయరాజ్, ఈశ్వర్, శ్రీనివాస్, నర్సింగ్‌రావు, సత్యం, రాజేశ్, వెంకటేశ్వర్‌రావు, నవీన్, మహిపాల్, ఆనంద్, శ్రీనాథ్, ఉపేందర్, బిన్ను పాల్గొన్నారు.

బోనమెత్తిన మేడ్చల్

- అంగరంగ వైభవంగా గడిమైసమ్మ బోనాలు
- కిటకిటలాడిన అమ్మవారి ఆలయాలు
- అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు
- బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్న భక్తులు
- సందడిగా ఫలహారం బండ్ల ఊరేగింపులు


అమ్మవారి పూజల్లో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి


మేడ్చల్‌లో గడిమైసమ్మ అమ్మవారు

మేడ్చల్: మేడ్చల్ గడిమైసమ్మ ఆలయ బోనాల పండగను భక్తులు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఉదయం 5 గంటలకు అమ్మవారికి అభిషేకం, 8కి సహస్రనామాలతో కుంకుమార్చన, 10 గంటలకు ఆలయం నుంచి భజనలతో ఫలహార బండ్ల ఊరేగింపు, తొట్టెల ఊరేగింపులు, మైల బోనాలు, ఫలహార బండ్ల ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి మహిళలు అధిక సంఖ్యలో బోనాలు సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు.

☛ గడిమైసమ్మ బోనాల పండగ ప్రత్యేకతైన ఫలహారం బండ్ల ఊరేగింపును వివిధ కాలనీల నుంచి అట్టహాసంగా నిర్వహించారు. జాతీయ రహదారిపై ఉన్న ఏడు గుళ్ల నుంచి అమ్మవారిని గుర్రపు బొమ్మల బండిలో అందంగా అలంకరించి ఊరేగించారు. ఫలహారం బండి ముందు వివిధ రూపాల్లో కళాకారులు కళా ప్రదర్శనలు, అమ్మవార్ల భారీ కొటట్లు, బోనాల ఊరేగింపులతో ఆద్యంతం ఊరేగింపు కనుల పండవగా నిర్వహించారు. వివిధ కాలనీల నుంచి ఫలహారం బండ్లను ఊరేగించి తొట్టెలను అమ్మవారికి సమర్పించారు.

☛ బోనాల పండగ సందర్భంగా అమ్మవారి ఆలయం భక్తులతో ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులతో కిటకిటలాడింది. వందలాదిగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. నిర్వాహకులు భక్తులకు ప్రసాద వితరణ చేశారు. భక్తుల కోసం తహసీల్దార్ కార్యాలయం వద్ద సంగీత విభావరి నిర్వహించారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు, ఆలయ కమిటీ సభ్యులు, మున్సిపల్ అధికారులు తగు ఏర్పాట్లు చేశారు.

☛ ఎమ్మెల్యే మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు వజ్రేష్‌యాదవ్, హరివర్ధన్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అమ్మవారిని దర్శించుకున్నారు.

ఘట్‌కేసర్‌లో...

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్‌లో బోనాల పర్వదినాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. బోనాలను వేప ఆకులు, పసుపు, కుంకుమతో అలంకరించారు. డప్పుల చప్పుళ్లు, శివసత్తుల విన్యాసాల మధ్యన అమ్మవారి ఆలయాలకు ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనాలు, నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి, చైర్ పర్సన్ పావనీజంగయ్య దంపతులు, వైస్ చైర్మన్ మాధవరెడ్డి, టీ పీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేశ్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ సైదులు, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ జంగమ్మ, ఎఫ్ఎస్‌సీఎస్ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు యాదవ్, ముత్యాలుయాదవ్, రాధాకృష్ణ ముదిరాజ్, నాగరాజ్‌ముదిరాజ్, కొండల్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్, కౌన్సిలర్లు వెంకట్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, శశికళ, మల్లేశ్, నాయకులు చిత్తారియాదవ్, సాయిచరణ్, మల్లేశ్‌యాదవ్, బద్రీ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.


అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి




ఘట్‌కేసర్‌లో మున్సిపల్ చైర్ పర్సన్ పావనీ జంగయ్య దంపతులు, భక్తులు


అమ్మవారిని దర్శించుకుంటున్న వజ్రేశ్‌యాదవ్, హరివర్ధన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జంగమ్మ


విద్యుత్ దీపాల అలంకరణలో గడి మైసమ్మ ఆలయం


బోనాలతో భక్తులు

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపనమహోత్సవాలు


విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మల్లారెడ్డి

బోడుప్పల్: శ్రీసాయి భవానీనగర్ కాలనీలో ఆదివారం శ్రీ స్పటిక లింగేశ్వర సహిత సీతారామాంజనేయ దేవాలయ ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగ నిర్వహించిన శ్రీలక్ష్మీగణపతి ఆరాధన, స్థాపిత దేవతాహవనం, గర్త సంస్కారం, శ్రీస్పటికలింగ, పార్వతి, శ్రీ సీతారామ, లక్ష్మణ ఆంజనేయ, గణపతి, సుబ్రమణ్య, బలిపీఠ, శిఖర, నందీశ్వర, శకట, యంత్ర విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ధర్మకర్త జడిగె మంజుల రమేష్ యాదవ్ దంపతులు పాల్గొనగా.. వేద పండితులు మంత్రోచ్ఛరణల మధ్య ఈ వేడుకలను చేపట్టారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మేయర్ తోటకూర అజయ్‌యాదవ్, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మందసంజీవ్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కొత్త రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులను ఆపాలి

మల్కాజిగిరి: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన దాడిని ఖండిస్తూ.. ఏబీసీ లాఫింగ్ క్లబ్ సఫిల్‌గూడ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం సఫిల్‌గూడ మినీట్యాంక్‌బండ్‌పై నిరసన చేపట్టారు. క్లబ్ అధ్యక్షుడు వెంకటాచారి మాట్లాడుతూ.. ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని, నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. అనంతరం సఫిల్‌గూడ నుంచి ఆనంద్‌బాగ్ వరకు ర్యాలీ నిర్వహించారు. శివప్రసాద్, దుర్గ, శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ప్రారంభమైన తీజ్ ఉత్సవాలు

బోడుప్పల్: బాలాజీహిల్స్ కాలనీలో బంజారా తీజ్ ఉత్సవ కమిటీ, బంజార సేవా సంఘం ఆధ్వర్యంలో 9 రోజుల పాటు నిర్వహించే తీజ్ పండుగ ఉత్సవాలు శనివారం రాత్రి ప్రారంభమయ్యాయి. మొదటగా 21వ డివిజన్ కార్పొరేటర్ భూక్యా సుమన్ నాయక్ నివాసంలో బంజార ఆడపడుచులు ప్రత్యేక పూజలు నిర్వహించి, నానబెట్టిన గోధుమలను భజంత్రీలతో మండపం వద్దకు తీసుకెళ్లి తీజ్ పండుగను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 9 రోజులపాటు పవిత్రంగా పూజించే ఈ పండుగను బోడుప్పల్ ప్రాంత బంజార కుటుంబ సభ్యులందరూ పాల్గొని వైభవంగా నిర్వహిస్తామన్నారు.

పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

మల్లాపూర్: నాచారం డివిజన్ పరిధిలో అనంతమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.2,50,000 ఎల్‌ఓసీ పత్రాన్ని ఆదివారం ఆమె కుటుంబసభ్యులకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి అందజేశారు. సీఎం రిలీఫ్‌ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదన్నారు. నాచారం డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, నాయకులు జాఫర్, ప్రవీణ్‌చారి, శ్రీమంత్ పాల్గొన్నారు.

మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ కార్పొరేటర్ కుర్ర శాలిని శ్రీకాంత్‌గౌడ్ సీఎంఆర్ఎఫ్ సహాయనిధి నుంచి వైద్య ఖర్చుల నిమిత్తం ఎస్. ఎల్లమ్మకు రూ.54000 వేలు ముంజూరైన చెక్కును ఆదివారం కాంగ్రెస్ సీనియర్ నేతలు కుర్ర శ్రీకాంత్‌గౌడ్ లబ్ధిదారులకు అందజేశారు. ఆపదలో ఆదుకున్న సీఎం రేవంత్‌రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్రశివకుమార్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.